07-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అర్థ సహితముగా తండ్రిని స్మృతి చేయడం ద్వారానే మీ పాపాలు వినాశనమవుతాయి, ఆత్మ పతితము నుండి పావనముగా అవుతుంది, నంబరువన్ సబ్జెక్ట్ స్మృతికి సంబంధించినది"

ప్రశ్న:- మనుష్యుల అర్జీ ఏమిటి మరియు తండ్రి ఆ అర్జీని ఎలా పూర్తి చేస్తారు?

జవాబు:- ఓ గాడ్ ఫాదర్, మమ్మల్ని పాపాల నుండి ముక్తులుగా చేయండి, ఓ దయార్ద్ర హృదయుడైన బాబా, దయ చూపించండి అని మనుష్యులు తండ్రి ముందు అర్జీ పెడతారు. బాబా అందరి అర్జీని విని స్వయము వస్తారు మరియు పాపాల నుండి ముక్తులుగా అయ్యే యుక్తిని తెలియజేస్తారు - పిల్లలూ, మీరు నన్ను స్మృతి చేయండి. కేవలం తండ్రి మహిమను గానం చేయడం వలన లాభమేమీ లేదు, చరిత్రను గానం చేయాల్సిన అవసరం లేదు కానీ రాజయోగాన్ని నేర్చుకొని చరిత్రవంతులుగా అవ్వాలి.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు ఎవరూ లేరు... (భోలేనాథ్ సే నిరాలా...)

ఓంశాంతి. ఎవరి మహిమను విన్నారు? పాడైనదానిని బాగుచేసేవారి మహిమను విన్నారు. వారు ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని వినిపించేవారు, వారు ఉన్నతోన్నతమైనవారు. ఎవరైనా అర్థం చేసుకునేందుకు వచ్చినప్పుడు వారికి ఎల్లప్పుడూ మొదటి విషయాన్ని అర్థం చేయించాలి - ఉన్నతోన్నతమైనవారు అని భగవంతుడిని అంటూ ఉంటారు. వారి పేరు కూడా ఉన్నతోన్నతమైనది, వారి ధామము (నివసించే స్థానము) కూడా ఉన్నతోన్నతమైనది. గ్రంథ్ లో కూడా - ఉన్నతమైన పేరు, ఉన్నతమైన ధామము కలవారే పరమాత్మ అని అంటారు. ఉన్నతోన్నతముగా ఉండేవారు పరమపిత పరమాత్మ. అది నిరాకారీ ప్రపంచము, అక్కడ నిరాకార పరమపిత పరమాత్మ ఉంటారు. ఆ తర్వాత కింద ఆకారీ మరియు సాకారీ ప్రపంచము ఉంటాయి. కావున మొట్టమొదట వారి పరిచయం ఇవ్వాలి. పరమపిత పరమాత్మ ఉన్నదే సత్యము. వారు రచయిత. ఆ తర్వాత వారి రచన ఉంటుంది. వారు ఉన్నతోన్నతమైనవారు, బీజ రూపుడు, ఆ తర్వాత వారి కింద సూక్ష్మవతనవాసులైన బ్రహ్మ, విష్ణు, శంకరులు ఉంటారు. వీరు రచన. రచయిత అందరికన్నా పైన ఉన్నారు. ఆ రచయిత తండ్రి, మిగిలినవారంతా రచన. అంతా ఆ ఒక్క పరమపిత పరమాత్ముని సంతానము, అందుకే ఆత్మలమైన మనమందరమూ సోదరులము అయినట్లు. కావున పరమపిత పరంధామంలో ఉంటారు. వారినే పరమాత్మ అని అంటారు. శారీరక తండ్రులైతే చాలామంది ఉన్నారు కదా. మొట్టమొదట ఆ ఆత్మిక తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. రచన అంతా వారిదే. చిత్రాల వైపుకు కూడా అటెన్షన్ ఇప్పించాలి. మొట్టమొదట ఉన్నతోన్నతుడైన పరమపిత పరమాత్మ ఉంటారు, వారిని మనుష్య సృష్టి రూపీ వృక్షానికి చైతన్య బీజ రూపుడు అని అంటారు. వారు సత్-చిత్-ఆనంద స్వరూపులు. సత్యం అనగా సత్యం వినిపించేవారు. ఆత్మ కూడా సత్యము, అది కూడా కాలదు-మరణించదు. సత్యము యొక్క పిల్లలు కూడా సత్యంగా ఉండాలి. మొట్టమొదట దేవీ-దేవతలైన మీరు సత్యంగా ఉండేవారు. సత్య ఖండాన్ని స్థాపన చేసేవారు సత్యమైన బాబా. పరమపిత పరమాత్మ అసత్య ఖండాన్ని స్థాపన చేస్తారని కాదు, అలా కాదు. సత్యఖండము ఉండేది, తర్వాత ఈ భారత్ అసత్య ఖండముగా అయ్యింది. సత్యమైనవారు పరమపిత పరమాత్మయే. పతితముగా తయారుచేసేవారిని సత్యము అని అనరు. మిగిలినవారంతా అసత్యమైనవారు. 5 వికారాల రూపీ మాయా రావణుడు అసత్యంగా తయారుచేస్తాడు. రాముడు సత్యమైనవారు, రావణుడు అసత్యమైనవాడు. రావణుడే భారత్ ను అసత్యంగా తయారుచేస్తాడు. కథ అంతా భారత్ పైనే ఉంది. భారత్ స్వర్గముగా ఉండేదని, ఇప్పుడు నరకముగా ఉందని అర్థం చేయించాలి. తండ్రిని స్వర్గాన్ని తయారుచేసేవారు అని లేక స్వర్గ రచయిత అని అంటారు. మహిమ కూడా భారత్ కే ఉంది. ఆది-మధ్యాంతాల జ్ఞానాన్ని మీకు వినిపిస్తారు, తద్వారా మీరు త్రికాలదర్శులుగా అవుతారు. దీనిని స్వదర్శన చక్రము అని అంటారు. మీకు తెలుసు, ఆత్మలమైన మనము మళ్ళీ పరమపిత పరమాత్మ నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఆత్మలు మరియు పరమాత్మ చాలాకాలం వేరుగా ఉన్నారు అని అంటూ ఉంటారు కూడా. ఇప్పుడు ఈ మిలనము చాలా సుందరమైనది, మంగళకారి అయినది. మీరు మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇస్తారు. రచయిత అయిన తండ్రిని సర్వవ్యాపి అని అనడం వలన మనమందరము పిల్లలము అన్నది నిరూపించబడదు. మేమందరము పరమపిత పరమాత్మ - అని పిల్లలు ఈ విధంగా అనరు. సర్వవ్యాపి అని అనడం వలన తండ్రి పట్ల ఆ ప్రేమ ఉండదు, బుద్ధియోగము ఉండదు. భారత్ యొక్క ప్రాచీన యోగము ప్రసిద్ధమైనది. వాస్తవానికి బుద్ధి యోగాన్ని తండ్రితో జోడించాలి. వారు సర్వవ్యాపి అయినట్లయితే మరి యోగము ఎవరితో జోడించాలి? మీతో మీరే జోడించుకోవాలా? దీనికి అసలు అర్థమే లేదు. ఇక్కడైతే మీరు అర్థ

సహితముగా తెలుసుకున్నారు. తండ్రి స్వయంగా అంటారు, నాతో యోగాన్ని జోడించడం ద్వారా మీ వికర్మలు వినాశనమవుతాయి. వికర్మలైతే జరుగుతూనే ఉంటాయి. సంపూర్ణ కర్మాతీత అవస్థ అంతిమంలో ఏర్పడుతుంది. ఎప్పుడైతే జ్ఞానం యొక్క అంతిమం వస్తుందో, అప్పుడు రిజల్టు వెలువడుతుంది. స్కూల్లో కూడా కొందరు ఒక సబ్జెక్టులో చురుకుగా వెళ్తారు, కొందరు ఇంకొకదానిలో చురుకుగా వెళ్తారు. సహజమైన సబ్జెక్ట్ స్మృతికి సంబంధించినది. తండ్రిని స్మృతి చేయడం జరుగుతుంది. స్మృతి ద్వారా ఆత్మ మంచిగా అవుతుంది. పాత్ర శుద్ధమవుతుంది. ఆత్మ ఏదైతే అపవిత్రముగా అయిపోయిందో, అది పవిత్రముగా అవుతూ ఉంటుంది. ఉన్నతోన్నతులైన తండ్రి వచ్చి చదివిస్తారు మరియు ఉన్నతోన్నతమైన పదవిని ప్రాప్తింపజేయిస్తారు. మీరు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. తప్పకుండా ఆది సనాతన దేవతా ధర్మం ఉండేదని మీరు అర్థం చేసుకుంటారు. దానిని హిందూ అని అనరు. భారత్ పేరును మార్చి హిందుస్థాన్ అన్న పేరును పెట్టేసారు. ఆది సనాతన పవిత్ర దేవీ-దేవతా ధర్మముండేది, దానిని వైకుంఠము లేక స్వర్గము అని అంటారు. అది సత్యయుగము. దానిని కొత్త ప్రపంచము అని అంటారు. దానిని రచించేవారు తండ్రి. వారు నిరాకారుడు. అందరూ - ఓ గాడ్ ఫాదర్ అని అంటారు కూడా. వారు ఉన్నతోన్నతముగా ఉంటారు. బ్రహ్మా-విష్ణు-శంకరులకు సూక్ష్మ దేహాలు లభించి ఉన్నాయి. దానిని సూక్ష్మలోకము అని అంటారు. అదేమో శాంతిధామము, సైలెన్స్ ప్రపంచము. ఇది స్థూలవతనము. మరి మొట్టమొదట ఎవరైనా వచ్చినప్పుడు వారి చేత ఫారంను నింపించాలి. ఆత్మకు తండ్రి ఎవరు? ఉన్నతోన్నతమైనవారు అని భగవంతుడినే అంటారు. సాధు-సన్యాసులు మొదలైనవారంతా ప్రార్థన చేస్తారు. ప్రార్థనను రిక్వెస్ట్ అని కూడా అంటారు. ఓ గాడ్ ఫాదర్, మేము ప్రాధేయపడుతున్నాము, మా పాపాలను దగ్ధం చేయండి మరియు దయార్ద్ర హృదయుడైన బాబా, దయ చూపించండి... అని ఇలా-ఇలా పిలుస్తారు. దయ అందరూ అయితే చూపించరు. అందరి పైనా దయ చూపించేవారు తండ్రి ఒక్కరే. సర్వోదయ అని అంటారు కదా. ఇప్పుడు వారు ఏం చేస్తారు? ఎంతమందిపై దయ చూపిస్తూ ఉండవచ్చు. అది కూడా డ్రామాలో రచించబడి ఉంది. ఈ సమయంలో ఏదైతే నడుస్తుందో, దానితో మీరు పోలుస్తారు. గీత, భాగవతములలో ఈ విషయాలు లేవు. గీత అంటే జ్ఞానము, ఇకపోతే, చరిత్ర మొదలైనవాటి అవసరమేమీ లేదు. విద్యార్థులు ఏమైనా టీచర్ చరిత్రను గానం చేస్తారా? కూర్చొని మాస్టరును మహిమ చేయడం వలన లాభమేమీ లేదు. వారు జ్ఞాన సాగరుడు, సుఖ సాగరుడు అని కేవలం తండ్రి మహిమను చేయడము - దీని వలన ఏమీ లభించదు. ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు, బాబా మనకు రాజయోగాన్ని నేర్పించి త్రికాలదర్శులుగా తయారుచేస్తారు అనగా మూడు కాలాల మరియు మూడు లోకాల జ్ఞానాన్ని ఇస్తారు. కావున మీరు మాస్టర్ త్రిలోకీ నాథులుగా కూడా పిలవబడవచ్చు. త్రికాలదర్శులు అని కూడా పిలవబడవచ్చు. తప్పకుండా మనం మూడు లోకాల గురించి తెలిసిన నాథులుగా అవుతాము. ఇది రాజయోగము. మనము చక్రవర్తులుగా అవుతున్నాము. తయారుచేసేవారు తండ్రి. పారసనాథ్ అని అంటారు కదా. వారు లక్ష్మీ-నారాయణులు, వారి మందిరాలు ఉన్నా కానీ వారు ఎవరు అనేది మనుష్యులకు తెలియదు. లక్ష్మీ-నారాయణులు పారసపురికి నాథులు. పారసపురి అని సత్యయుగాన్నే అంటారు.

తప్పకుండా శ్రీకృష్ణుని వద్ద వజ్ర-వైఢూర్యాల మహళ్ళు ఉండేవని మీకు తెలుసు. వారు పారసనాథునిగా ఉండేవారు. మరి మొట్టమొదట దీనిని అర్థం చేయించండి - సర్వుల రచయిత తండ్రేనని అంగీకరిస్తున్నారా. బ్రహ్మా-విష్ణు-శంకరులకు కూడా వారు రచయిత అవుతారు. మొదట - ఆ తండ్రి స్వర్గ రచయిత అన్నది నిశ్చయము చేసుకోండి. స్వర్గములో ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం వారు ఉండేవారు. వారికి ఈ జ్ఞానం ఎప్పుడు లభించింది? తండ్రి అంటారు, నేను కల్ప-కల్పము సంగమయుగములో జ్ఞానాన్ని ఇవ్వడానికి వస్తాను. తప్పకుండా మీరు సత్యయుగ ఆది కాలపు పారసనాథులుగా అవుతున్నారు. ఇది ఎంతటి ఫస్ట్ క్లాస్ జ్ఞానము. ఇక్కడ కూర్చుని ఉన్నారు, మనం బాబా నుండి స్వర్గ వారసత్వాన్ని పొంది పారసనాథులుగా, పారసపురికి యజమానులుగా అవుతున్నామని మీరు అర్థం చేసుకుంటారు. లక్ష్మీ-నారాయణులు మొదలైన దేవీ-దేవతలు ఎంతటి ధనవంతులుగా ఉండేవారు అనేది బుద్ధికి తెలుసు. చాలా ఆభరణాలు మొదలైనవి ఉండేవి. చాలా షావుకార్లుగా ఉంటారు. కావున మొట్టమొదట తండ్రిని తెలుసుకుని వారి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. స్మృతి ద్వారా వారసత్వాన్ని తీసుకోవాలి. సూక్ష్మమైన విషయం ఇదే. వజ్ర-వైఢూర్యాలతో కూడిన ఎంత పెద్ద-పెద్ద మహళ్ళు ఉండేవి. ఇప్పుడు అవి సమాప్తమైపోయాయి. మళ్ళీ తమ సమయమనుసారముగా వచ్చేస్తాయి. మొదట అవి ఉండేవి, తర్వాత సమాప్తమైపోయాయి, మళ్ళీ తప్పకుండా ఉంటాయి, డ్రామాలో ఈ విధంగా రచించబడి ఉంది. ఇది బుద్ధి ద్వారా అర్థం చేసుకోవలసిన విషయము. యుద్ధాలలో కూడా అన్నీ ముక్కలు, ముక్కలుగా అయిపోతాయి. మళ్ళీ కొత్తగా మహళ్ళను తయారుచేస్తారు. మహళ్ళను తప్పకుండా తయారుచేసి ఉంటారు. తప్పకుండా మహళ్ళు ఉండేవని మీకు సాక్షాత్కారమవుతుంది. వాటిని మనమే నిర్మించాము. అంతేకానీ సాగరము కిందికి వెళ్ళిపోయాయి, అవి ఇప్పుడు

మళ్ళీ పైకి వస్తాయని కాదు. అలా కాదు. ఈ డ్రామా చక్రము తిరుగుతూ ఉంటుంది. రావణుని లంక లేక బంగారు ద్వారిక కిందకు వెళ్ళిపోయిందని, అది మళ్ళీ పైకి వస్తుందని వారు భావిస్తారు. కానీ అలా ఏమీ కాదు. ఇప్పుడు మీరు ద్వారికకు యజమానులుగా అవుతున్నారు. ఎంత సుసంపన్నంగా ఉండేవారు! ధనము, సంపద అన్నీ ఉండేవి. ఇప్పుడు అన్నీ మాయమైపోయాయి. అన్నింటినీ తీసుకువెళ్ళిపోయారు. మళ్ళీ ఇదే విధముగా జరుగుతుంది. మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇచ్చి ఆ తర్వాత చక్రము ఎలా తిరుగుతుంది అన్న రహస్యాన్ని అర్థం చేయించాలి. సత్యయుగం స్థాపనను తండ్రే చేస్తారు. ఇప్పుడు బాబా సమ్ముఖంగా కూర్చొని - నన్ను స్మృతి చేయండి అని చెప్తారు. ఈ స్మృతి అనే యోగాగ్ని ద్వారానే మీరు పతితుల నుండి పావనులుగా అవుతారు, ఇంకే ఉపాయము లేదు. యోగాగ్నితో ఆత్మ పతితము నుండి పావనముగా అవుతుంది. పతిత-పావనుడైన తండ్రే వచ్చి పావన ప్రపంచాన్ని స్థాపన చేస్తారు. మరి మీరు గంగ కోసం - ఇది పతిత-పావని అని ఎందుకు అంటారు. జప, తపాదులు, గంగా స్నానాలు మొదలైనవి చేయడము, ఇదంతా భక్తి మార్గపు సామాగ్రి. భక్తి మార్గం మొదట అవ్యభిచారిగా ఉండేది, తర్వాత వ్యభిచారిగా అయ్యింది. వ్యభిచారిగా అవ్వడానికి అర్ధకల్పం పట్టింది. 16 కళల నుండి 14 కళలు అయ్యాయి, తర్వాత కళలు తగ్గిపోతూ ఉంటాయి. దీనిని జ్ఞాన సాగరుడైన తండ్రి అర్థం చేయిస్తారు. బ్రహ్మ-విష్ణు-శంకరులను జ్ఞాన సాగరుడు, మనుష్య సృష్టికి బీజ రూపుడు అని అనరు. పరమపిత అని అనడం వలన బుద్ధి బ్రహ్మ-విష్ణు-శంకరుల వైపుకు వెళ్ళదు. ఆత్మలకు దుఃఖము కలిగినప్పుడు పరమపిత పరమాత్మ తండ్రినే స్మృతి చేస్తూ ఉంటారు. సత్యయుగంలో సుఖం ఉంటుంది కావున ఎవ్వరూ పిలవరు. అర్ధకల్పం నుండి దుఃఖాన్ని పొందామని, ఇప్పుడు మళ్ళీ స్వర్గంలోకి వెళ్తామని ఇప్పుడు ఆత్మలకు తెలుసు. అక్కడ ఏ విధమైన దుఃఖము ఉండదు, అందుకే సత్యయుగంలో బాబాను స్మృతి చేయవలసిన అవసరం ఉండదు. డ్రామానుసారంగా బాబా మనకు సుఖం యొక్క వారసత్వాన్ని ఇచ్చే వెళ్తారు. మనుష్యులు వృద్ధులు అయినప్పుడు వానప్రస్థంలోకి వెళ్ళి కూర్చొంటారు. గురువులను ఆశ్రయిస్తారు. ఇక్కడైతే తండ్రి స్వయంగా వచ్చి సద్గురువుగా అవుతారు. మిమ్మల్నందరినీ నాతో పాటు తీసుకువెళ్తాను అని అంటారు. ఈ విధంగా ఇంకెవ్వరూ అనలేరు. ఎవ్వరూ తమతో పాటు తీసుకువెళ్ళరు. ప్రతి ఒక్కరూ తప్పకుండా పునర్జన్మలను తీసుకోవాల్సి ఉంటుంది. పాత్రలోకి రావాల్సిందే. నేనేమీ ఘడియ-ఘడియ జన్మ తీసుకోను. ఒకవేళ నేను కూడా ఘడియ-ఘడియ జన్మ తీసుకున్నట్లయితే తమోప్రధానంగా అయిపోతాను. ఆత్మయే అపవిత్రంగా అవుతుంది. ఆత్మలో మాలిన్యం చేరుకుంటుంది. స్వర్ణిమ యుగము, వెండి యుగము అన్న పదాలు ఇప్పుడు ఉన్నాయి. తప్పకుండా ఇప్పుడు ఇది ఇనుప యుగము. ఇప్పుడు ఇది సంగమము. తండ్రి తప్పకుండా రావలసిందే. పాత సృష్టిని కొత్తగా తయారుచేయడము - ఇది తండ్రి పనే. తండ్రే పతిత-పావనుడు అనగా సృష్టిని పరివర్తన చేసేవారు. వారు సృష్టి రచయిత కాదు, దానిని పరివర్తన చేసేవారు. రచించేవారు అని అనడంతో మనుష్యులు పెద్ద ప్రళయం జరుగుతుందని భావిస్తారు. పతిత-పావనుడు అన్న పదము సరైనది. సాధువులు కూడా పతిత-పావనా సీతారామ అని పాడుతారు, పతిత-పావని గంగ అని ఎప్పుడూ అనరు. పతిత-పావనుడు అని అనడంతో బుద్ధి పరమాత్మ వైపుకు వెళ్ళిపోతుంది. గంగ నది అయితే అక్కడ కూడా ఉంటుంది, కానీ అక్కడ అన్ని వస్తువులు సతోప్రధానంగా అవుతాయి, గంగ కూడా సతోప్రధానంగా ఉంటుంది. ఇక్కడైతే తమోప్రధానంగా ఉంది, వరదలు తీసుకొస్తుంది. గ్రామాలను ముంచేస్తుంది. బ్రహ్మపుత్ర ఎన్ని గ్రామాలను ముంచేస్తుంది. ఇది ఉన్నదే దుఃఖధామము. సత్యయుగంలో దుఃఖాన్ని ఏమైనా అనుభవిస్తారా. అక్కడైతే నియమానుసారంగా తన మార్గంలోనే పయనిస్తుంది. ఇక్కడ మార్గాన్ని వదిలేస్తుంది. ఒక్కోసారి ఒక్కోవైపుకు వెళ్ళిపోతుంది. అక్కడ 5 తత్వాలు సతోప్రధానంగా ఉన్న కారణంగా నీరు కూడా ఎప్పుడూ దుఃఖాన్ని ఇవ్వదు. ఇక్కడ నీరు కూడా దుఃఖాన్ని ఇస్తుంది. మొదట అయితే ఇది అర్థం చేసుకోవాలి, స్వర్గ సుఖాన్ని ఇచ్చేవారు ఎవరు? తప్పకుండా తండ్రే అవుతారు. ఇప్పుడు ఇది నరకము. బాబా వచ్చారు. ప్రజాపిత బ్రహ్మ పిల్లలైన మనం బ్రహ్మకుమారులము-కుమారీలము. ప్రజాపిత బ్రహ్మ ఉన్నప్పుడే కొత్త సృష్టిని రచిస్తారు. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేసారు... ఎవరు తయారుచేసారు? పరమపిత పరమాత్మ తయారుచేసారు. శ్రీకృష్ణుడైతే స్వయమే దేవత. తండ్రే వచ్చి మనుష్యులను దేవతలుగా తయారుచేస్తారు. ఇది మీకు ఇప్పుడే తెలుసు. ఇంతకుముందు అయితే మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేసారు... అని కేవలం పాడేవారు. సత్యయుగాన్ని ఎవరు స్థాపన చేసారు, రచయిత ఎవరు అన్నది తెలియదు. సత్యయుగీ సృష్టి మళ్ళీ కలియుగంగా అయిపోతుంది. కావున ఇది ఆకాశ తత్వములోని పెద్ద రంగస్థలమని పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. ఇందులో ఆట జరుగుతుంది, ఓపెన్ స్టేజ్ కావాలి కదా. మనుష్యులు పాత్రను అభినయిస్తారు కావున ప్రకాశము కూడా కావాలి. దీని కొరకే సూర్యుడు, చంద్రుడు సేవలు అందిస్తారు. సితారలు కూడా ప్రకాశిస్తాయి. ఎప్పుడైతే రాత్రి అవుతుందో, అప్పుడు ప్రకాశాన్ని అనగా సుఖాన్ని ఇస్తాయి, అందుకే సూర్య దేవత, చంద్ర దేవత అని అంటారు. ప్రకాశము మొదలైన సుఖాలను ఇస్తాయి కదా. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. డ్రామా చక్రాన్ని యథార్థ రీతిగా అర్థం చేసుకొని పురుషార్థం చేయాలి. తండ్రి సమానముగా దయార్ద్ర హృదయులుగా అయి అందరిపైనా దయ చూపించాలి.

2. తండ్రి సత్య ఖండాన్ని స్థాపన చేస్తున్నారు, అందుకే సత్యంగా అయి ఉండాలి. తండ్రి స్మృతితో ఆత్మను స్వచ్ఛముగా తయారుచేసుకోవాలి.

వరదానము:- సేవా భావన ద్వారా అమర ఫలాన్ని ప్రాప్తి చేసుకునే సదా మాయా రోగము నుండి ముక్త భవ

ఏ పిల్లలైతే సంగమయుగములో ప్రభు ఫలాన్ని, అవినాశీ ఫలాన్ని, సర్వ సంబంధాల స్నేహ రసముతో కూడిన ఫలాన్ని తింటారో, వారు సదా మాయా రోగము నుండి ముక్తులుగా ఉంటారు. ఇతర ఫలాలైతే సత్యయుగములో కూడా లభిస్తాయి మరియు కలియుగములో కూడా లభిస్తాయి, కానీ సేవా భావన యొక్క ప్రత్యక్ష ఫలాన్ని, ప్రభు ఫలాన్ని ఒకవేళ ఇప్పుడు తినలేదు అంటే మొత్తం కల్పములో తినలేరు. ఈ ఫలము ఈశ్వరీయ ఇంద్రజాలపు ఫలము, ఈ ఫలమును తినడం ద్వారా లోహం నుండి పారసముగానే కాదు కదా, వజ్రంగా అయిపోతారు. ఈ ఫలము సర్వ విఘ్నాలను సమాప్తము చేసే అమర ఫలము.

స్లోగన్:- అపకారులకు కూడా ఉపకారము చేసేవారు, నిందించేవారిని కూడా మిత్రులుగా భావించేవారే తండ్రి సమానమైనవారు.